
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 331 | హైదరాబాద్ | శుక్రవారం | 16 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-




# ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

- తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
- ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి
- ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
- వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కల
- వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
- అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
- అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్
- వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల పెరుగుదల
- నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత
- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ సందేశం
- వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ



**తెలంగాణ వీణ/ఢిల్లీ,ఆగస్టు 15 :** భారత దేశ ప్రజల కలు సాకారమయ్యే రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని మోడీ తెలిపారు. 2047 నాటికి విసిత్ భారత్ మనందరి లక్ష్యమని స్పష్టం చేశారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్నారు. వికసిత్ భారత్ 2047 నినాదం తమది అని, 140 కోట్ల మంది కలల తీర్మానం అని

వివరాలు 2లో



# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి చూపాం

- హరీష్ రావు...రాజీనామా చేసి నీ ధైర్యం చూపాలి
- లేదా అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలి
- వైరా సభలో సిఎం రేవంత్ రెడ్డి సవాల్
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం మా నైజం
- వైరాలో చివరి విడత రుణమాఫీకి శ్రీకారం
- మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ

2లో

# రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

- మాఫీ జరగనందువల్లనే రాహుల్ రాష్ట్రానికి రాలేదు
- అప్పుడు కరెంట్ పోతే వార్త.. ఇప్పుడు కరెంట్ ఉంటే వార్త
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్




**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 15 :** కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉండయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చరించారు. 'ఎమ్మెల్యేలు

వివరాలు 2లో

## స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



2లో



## స్వాతంత్ర వేడుకల్లో కనిపించని కేసీఆర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 15 :** మాజీ సీఎం, కేసీఆర్ స్వాతంత్ర దినోత్సవంలో ఎక్కడా పాల్గొన్నట్లు కనిపించలేదు. రాష్ట్రంలో జరిగే పండుగలకు, వేడుకలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపే కేసీఆర్ ఈ సారి వేడుకలకు దూరంగా ఉన్నారు. దీనికి కారణం ఏమైఉంటుందా అని రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గామారింది. కాగా మెదక్ స్వాతంత్ర వేడుకల ఆహ్వాన పత్రికలో కేసీఆర్ పేరు చివరిలో వేశారు. దీనిపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ రుణమాఫీ పచ్చి అబద్దం..!

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 15 :** మేము మొదటి దఫాలో లక్ష రూపాయల రుణమాఫీ 35లక్షల మంది రైతులకు చేస్తేనే దాదాపు 17వేల కోట్లు అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటరా, 17,869 కోట్లు మాత్రమే అవుతాయా..ఈ ఒక్క విషయ ంతోనే కాంగ్రెస్ రుణమాఫీ పచ్చి అబద్దం అని తేలిపోతున్నది అని హరీష్ రావ్ అన్నారు. మీరు దగా చేశారనన్నది స్పష్టంగా తేలిపోయిన తర్వాత రాజీనామా ఎవరు చేయాలి..? ఏటిలో దుంకి ఎవరు చావాలి..? నోటికి వచ్చినట్లు దిగజారుడు భాషలో BRSను తిడితేనో, తెచ్చిపెట్టుకున్న ఆవేశంతో రంకెలు వేస్తేనో అబద్ధాలు నిజాలైపోవు అని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నువ్వు రైతు ద్రోహానికి మాత్రమే కాదు, దైవ ద్రోహానికి పాల్పడ్డావు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పి నువ్వు చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కానీ నీకు ఆ సంస్కారం లేదు. నీలో ఉన్నది వికారమే తప్ప, సంస్కారం కా దు. ముఖ్యమంత్రి స్థాయిలో నువ్వు మాట తప్పినందుకు ఆ దేవుళ్లు తెలంగాణ మీద ఎక్కడ ఆగ్రహిస్తారో, నువ్వు చేసిన పాపఫలితం ప్రజలకు ఎక్కడ శాపంగా మారుతుందో అని నేను ఆందోళనకు గురవుతున్నాను. ఆయన ఏ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పుండో ఆ దేవుళ్లందరి దగ్గరికి త్వరలో నేనే స్వయంగా పోతా.



రేవంత్ రెడ్డి చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దని ఆ దేవుళ్లను ప్రార్థించి వస్తాను అని హరీష్ రావ్ అన్నారు.

# గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు



**తెలంగాణ వీణ/గుడివాడ,ఆగస్టు 15 :** కృష్ణా జిల్లా గుడివాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు తోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. "దివంగత ఎన్టీఆర్ అడుగుజాడల్లో తమ ప్రభుత్వం పయనిస్తోంది.మాది పేదల ప్రభుత్వం. ఆర్థిక కష్టాలున్నప్పటికీ సామాజిక పింఛన్లు పెంచి అందిస్తున్నాం. పేదల ఆకలి తీర్చేందుకు నేటి నుంచి 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చి ప్రజలు భాగస్వాములు కావాలి. పుట్టినరోజు, పెళ్లి రోజు, శుభకార్యాల రోజున విరాళాలు ఇస్తే మీ పేరున భోజనం పెడతాం' అని తెలిపారు. అనంతరం పేదలతో కలిసి చంద్రబాబు దంపతులు భోజనం చేశారు.


# రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపై హైకోర్టుకు వెళ్ళాం. మిగతా వారిపై కూడా సుప్రీంకోర్టుకు వెళతాం. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో స్వల్ప తేడాతో ఓడిపోయాం. నేతలు, కార్యకర్తలు బాధపడాల్సిన పనిలేదు, భయపడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసిఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రేవంత్ రేవంత్ సోదరులే కనిపిస్తున్నారు. ఇది కుటుంబ పాలన కాదా? కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలి. లేదంటే ప్రజల్లోనే వారి వైఫల్యాలను ఎండగడతాం. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్ ఇచ్చారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ మాట్లాడుతున్నారు. ఇలా అబద్దాలు చెబితే ఎవరైనా నమ్ముతారా? 2019లోనే మా సర్కార్‌తో కాగ్నిజెంట్ ఒప్పందం చేసుకుంది. కాగ్నిజెంట్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చినట్లుగా కవరింగ్ ఇస్తున్నారు. మాయ మాటలు, స్టంట్లతో ప్రభుత్వం ఎక్కువ రోజులు నడపలేరు' అని కేటీఆర్ పేర్కొన్నారు. '2014లో కాంగ్రెస్ సర్కార్ మాకు రాష్ట్రాన్ని అప్పజెప్పిన నాటికి తెలంగాణ రూ.300 కోట్ల రెవెన్యూ మిగులు రాష్ట్రం. 2023లో మేము తిరిగి రాష్ట్రాన్ని అప్పగించే నాటికి రూ.5 వేల 900 కోట్ల రెవెన్యూ మిగులు ఉంది. అప్పులు చేస్తే రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఎలా ఉంటుంది. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకోవడానికి మాకేం ఖర్మ. మాకు ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడ బిడ్డ ఇన్ని రోజులు జైలులో ఉంటుందా. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు అవుతుంది. త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో శిక్షణ తరగతులు పెడతాం. కేసీఆర్ పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్ట్‌ను రేవంత్ తానే పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ఈ స్టంట్లతో ప్రజలను మోసం చేయలేరు' అని కేటీఆర్ అన్నారు.

# స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

**- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 15:** తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్స్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. దీని ఏర్పాటు కోసం ఆగస్టు ఒకటో తేదీన రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట బేగరికంచెలో సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమై స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి ఛైర్ పర్సన్ గా కొనసాగాలను కోరారు. ఈ విషయాన్ని విదేశీ పర్యటనలో న్యూయార్క్ లోని ఎన్నారైలతో భేటీలో భాగంగా.. కొత్త స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్ గా ఉండటానికి ఆనంద్ మహీంద్ర సానుకూలంగా స్పందించారని, కొద్ది రోజుల్లో ఆయన స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నేపధ్యంలోనే ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఛైర్ పర్సన్ గా ఆయన పేరును ఖరారు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# హైదరాబాద్‌లో దంచికొడుతున్న వాన

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 15 :** హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మధ్యాహ్నం వరకు ఎండతో ఉక్కపోత ఉండగా.. సాయంత్రానికి ఒక్కసారిగా చల్లబడింది. ఆ తర్వాత మేఘాలు కమ్మేయడంతో వాన దంచికొడుతున్నది. శేరిలింగంపల్లి, మియాపూర్, పటాన్‌చెరు, కూకట్‌పల్లి, అమీర్‌పేట, ఖైరతాబాద్, పంజాగుట్ట, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, ఆల్వాల్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నది.భారీ వర్షం కారణంగా ఆయా ప్రాంతాల్లో రహదారులన్నీ జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా భారీ వర్షాలతో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు.

# ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. భారత్ ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలన్నారు. తయారీ రంగంలో గ్లోబల్ హబ్ గా భారత్ ను మార్చాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ప్రధాని నరేంద్ర మోడీ ఎగురవేశారు. రక్షక దళాల గౌరవ వందనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ స్వీకరించారు. అనంతరం మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని తెలిపారు. మరో పది కోట్ల మంది మహిళలు కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరుస్తామని హామీ ఇచ్చారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలని ఆకాంక్షించారు.అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, అంతరిక్ష రంగంలో వందలకొద్దీ స్టార్టప్ లు వచ్చాయని, ప్రైవేటు ఉప గ్రహాలు, రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. మౌలిక సదుపాయాల్లో పెను మార్పులు తీసుకొచ్చామని, దేశ హితానికే తొలి ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని కోరారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరం ఉందని, న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరం ఉందని తెలియజేశారు. దళితు లు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ పర్ లోకల్ అనే నినాదంతో ఆర్థిక వ్యవస్థలో పెను మార్పు తీసుకో స్తామని మోడీ తెలియజేశారు. సర్జికల్ స్ట్రైక్స్ ను దేశం ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని గుర్తు చేశారు. అభివృద్ధిని బ్లూప్రింట్ గా సంస్కరణలు తీసుకొస్తున్నామని చెప్పారు.

# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి చూపాం

- హరీష్ రావు...రాజీనామా చేసి నీ ధైర్యం చూపాలి
- లేదా అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలి
- వైరా సభలో సిఎం రేవంత్ రెడ్డి సవాల్
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం మా నైజం
- వైరాలో చివరి విడత రుణమాఫీకి శ్రీకారం
- మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ



**తెలంగాణ వీణ/ఖమ్మం,ఆగస్టు 15 :** రుణమాఫీ చేయలేరని.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేసిన హరీశ్‌రావు వెంటనే రాజీనామా చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ అమలు చేశాం.. హరీశ్‌రావు రాజీనామా చేయాలి లేదంటే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. లేదా అమర వీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలి. తాను విసిరిన సవాల్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు హరీశ్‌రావు చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూడో విడత రైతు రుణమాఫీ సందర్భంగా.. 'సాగుకు జీవం.. రైతుకు ఊతం' పేరుతో ఖమ్మం జిల్లా వైరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని.. చీము, నెత్తురు ఉంటే హరీష్ రాజీనామా ఖమ్మం జిల్లా వైరా బహిరంగసభలో ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేస్తే సరే.. లేకుంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. అంతేకాదు.. ' హరీష్‌రావు రాజీనామా చెయ్యి.. మళ్లీ ఎలా గెలుస్తావో చూస్తా. సిద్దిపేటలో హరీష్‌ను ఓడించే బాధ్యత నాది. బీఆర్ఎస్ పార్టీ బతుకు బస్టాండ్ అయ్యింది. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం' అని ఈ సభావేదికగా రేవంత్ మరో ఛాలెంజ్ చేశారు. తెలంగాణలో మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల అయ్యాయి. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రుణమాఫీ చేసినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోపే రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నామని గర్వంగా చెబుతున్నానన్నారు. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా.. ఈ మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానుంది. శుక్రవారం నాడు రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ కానుంది. ఇప్పటికే 2 విడతల్లో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ కాగా.. 2 విడతల్లో రూ.12 వేల కోట్లు రుణమాఫీ చేసింది రేవంత్ సర్కార్. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా అని ధీమాగా చెప్పారు సీఎం. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ మాట ఇచ్చారని.. రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేస్తున్నామని సభావేదికగా రేవంత్ ప్రకటించారు. బ్యాంకుల నుంచి రైతులకు విముక్తి కలిగించాం. రైతులు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేలా చేశాం. ఎంతమంది అడ్డుపడినా రుణమాఫీ అమలు చేశాం. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా బీఆర్ఎస్ బుద్ధి మారలేదు. ప్రజలే తప్పు చేశారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నాడు' అని రేవంత్ కన్నెర్రజేశారు. వరంగల్ వేదికగా తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేశాం. లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రైతురుణాలను మాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే లక్షన్నర లోపు రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం ఇవాళ రెండు లక్షల వరకు మాఫీ చేసింది. రైతుల ఖాతాల్లో 18 వేల కోట్లు డబ్బులు జమ చేసింది. ఖమ్మం జిల్లా వైరాలో బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బటన్ నొక్కి నిధులను విడుదల చేశారు.. ఆ వెంటనే రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. జూలై 18న రుణమాఫీ ప్రారంభం కాగా మొదటి విడతలో 11లక్షల 34 వేల 412 మంది రైతుల ఖతాల్లో 6 వేల కోట్లు రుణమాఫీ చేశారు. రెండో విడతలో 6లక్షల40 వేల 823 మంది రైతుల ఖాతాల్లో 6 వేల 90 కోట్లు జమ అయ్యాయి. మొత్తం రెండు విడతల్లో కలిసి 17లక్షల 75 వేల235 మంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు విడతల్లో కలిసి మొత్తం 12 వేల 224 కోట్లు జమ చేశారు. ఇవాళ మూడో విడత లక్షన్నర నుంచి రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేశారు. మూడు విడుతల్లో కలిసి 31 వేల కోట్లు రుణమాఫీ చేసింది.

ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. ఇచ్చినమాట నిలబెట్టు కున్నామని అన్నారు. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా. ఖమ్మం జిల్లా రైతాంగానికి అండగా నిలిచేందుకే ఈ ప్రాంతానికి వచ్చా. 2026 పంద్రాగస్టు లోపు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఖమ్మం జిల్లాలోని 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రెండు పడక గదుల ఇళ్ల పేరిట కేసీఆర్ మోసం చేశారు. మేం నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 4.5లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం. ఆరు గ్యారంటీల అమలుకు నిరంతరం కష్టపడుతున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సాధ్యం కాదన్న 2లక్షల రుణమాఫీ చేసిచూపించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రోజు చరిత్రలో లిఖించదగిన రోజు అన్నారు. దేశ చరిత్రలో తొలిసారి రూ.2లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఛాలెంజ్ చేసి ఆగస్టు 15నాటికి రుణమాఫీ చేస్తామని చెప్పాం... చేసి చూపించామన్నారు. గత సర్కార్ నాలుగు దఫాలుగా ఇచ్చిన రుణమాఫీ వడ్డీలకే సరిపోలేదన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. పదేళ్లలో బీఆర్ ఎస్ సర్కార్ లక్ష రుణమాఫీ కూడా చేయలేదన్నారు. పదేళ్లలో వేలకోట్లు ఖర్చు చేసి సీతారామ ప్రాజెక్టు కట్టారు.. ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వలేదని విమర్శించారు. రూ. 30వేల కోట్లతో పూర్తి చేయాల్సిన కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను రూ లక్షా 30వేల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. కమీషన్లకోసమే ఇందిర, రాజీవ్ ప్రాజెక్టులను రీడిజైన్ చేశారని భట్టి చెప్పారు.


# సీఎం హోదాలో తొలిసారి జెండాను ఎగురవేసిన రేవంత్‌రెడ్డి...



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 15 :** సీఎం హోదాలో రేవంత్ రెడ్డి గోల్కొండ కోటపై తొలిసారి జాతీయ జెండాను ఎగురవేశారు. పతాక ఆవిష్కరణ తర్వాత జాతీయ గీతం జనగణమన ఆలపించారు. అనంతరం తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ పాట ప్లే చేశారు. సాయుధ బలగాల గౌరవ వందనం తర్వాత పలు సాంస్కృతి కార్యక్రమాలను వీక్షించారు. ఈ సందర్భంగా భారత దేశ ప్రజలందరికీ రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పరేడ్ గ్రౌండ్స్‌లోని సైనికుల స్మారక స్థూపం వద్దకు వెళ్లారు. అక్కడ పుష్పగుచ్ఛం పెట్టి నివాళి అర్పించారు. అటు తెలంగాణ సచివాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీఎస్ శాంతి కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్... మీ ఆడపడుచులంతా బ్రేక్ డాన్స్‌లు చేస్తున్నారా : మంత్రి సీతక్క

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 15 :** మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కేటీఆర్ పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్ లు, రికార్డింగ్ డాన్స్ లు చేసుకోవచ్చు అని కేటీఆర్ అత్యంత జుగుప్సకరంగా మాట్లాడారని మండిపడ్డారు.మీ తండ్రి కేసీఆర్ మీకు నేర్పిన గౌరవం, సంస్కారం ఇదేనా అని ప్రశ్నించారు. మీ ఆడపడుచులు అంతా బ్రేక్ డాన్స్ లు చేస్తున్నారా అంటూ కేటీఆర్ పై ఫైరయ్యారు.మహిళల పట్ల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమన్న సీతక్క.. భేషరతుగా కేటీఆర్ తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆడవాళ్ళను కించపరిచే విధంగా బ్రేక్ డాన్సులు చేసుకోండి అనడం మీ బుర్రలో వున్న బురదకు నిదర్శనమని చెప్పారు. గత పది సంవత్సరాలు హైదరాబాద్ లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీదంటూ సీతక్క విమర్శించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారి కోసం తాము అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నామని తెలిపారు మంత్రి సీతక్క. అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. శ్రమజీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదోక పని చేసుకుంటే తప్పేంటి అని అన్నారు సీతక్క. అలాంటి వారిని బ్రేక్ డాన్స్ లు వేసుకోమనడం దుర్మార్గమని వెల్లడించారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలు మీకు నచ్చవని.. మేము చేస్తే దాని మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



# ఆకట్టుకుంటున్న పవన్, ఆద్య సెల్ఫీ ఫోటో..




**తెలంగాణ వీణ/అమరావతి,ఆగస్టు 15 :** తన కూతురు ఆద్యతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న సెల్ఫీ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. కాకినాడలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ వేడుకలో పవన్ కూతురు ఆద్య కూడా పాల్గొంది. ఈ సందర్భంగా స్టేజీపై కూతురుతో పవన్ సెల్ఫీ తీసుకున్నారు. ఈ ఫోటోను రేణూ దేశాయ్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. "తన తండ్రి, ఏపీ డిప్యూటీ సీఎం సేవలను అర్థం చేసుకున్న ఆద్య ఆయన్ను ప్రశంసించింది. 'నాన్నతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటానని' ఆద్య అడగ్గానే సంతోషించా" అని పేర్కొంది. కాగా.. కూతురుతో పవన్ తీసుకున్న సెల్ఫీ ఫోటో అభిమానులు ఆకట్టుకుంటోంది.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన ప్రభుత్వ విప్



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆలేరు మండల కేంద్రంలోని ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** జనగామ జిల్లాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్స్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించారు.

## పలు జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



**తెలంగాణ వీణ/నాచారం:** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాచారం డివిజన్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బియంఎస్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. గోపాల్ మాట్లాడుతూ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాట్లో ఉంటానని హామీ ఇచ్చారు వారికి పూర్తి మద్దతు తెలియచేసి వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో. డిపిఎస్ బీయం ఎస్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు,సంఘ సభ్యులు, మహిళలు మరియు ఇతర నాయకులు కార్యకర్తలు.



# యాదగిరిగుట్ట పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా 78వ స్వాతంత్ర జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్...









**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పురపాలక సంఘంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జెండా ఆవిష్కరించిన చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని చైర్ పర్సన్ సుధాహేమేందర్ గౌడ్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల,కొఆప్షన్ సభ్యు,, మున్సిపల్ స్టాఫ్ సిబ్బందితో కలిసి పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎరుకల సుధా హేమహేందర్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భారత్ ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగా ల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం మున్సిపల్ పారిశుద్ధ సిబ్బందికి యూనిఫాంలో పంపిణీ అదేవిధంగా వారందరికీ కూడా 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్న సిబ్బందికి ఎవరూ కూడా సిఆర్ కాపీ లేకపోవడంతో ఈరోజు కౌన్సిల్ అంతా కలిసి సిఆర్పి ఆపిల్ ని వారికి అందజేయడం జరిగింది సంతోషంలో మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి,, వైస్ చైర్మన్ మెడబోయిన కాటంరాజు యాదవ్,, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్,, గౌలికర్ అరుణ రాజేష్,, బూడిద సురేందర్,, సీసా విజయలక్ష్మి కృష్ణ,, బిట్టు సరోజ హరీష్,,దండబోయిన అనిల్ యాదవ్,, ఆవుల సాయి మమత,, తాళ్లపల్లి నాగరాజు గుప్త,, బబ్బురి మౌనిక శ్రీధర్ గౌడ్,, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య యాదవ్, సయ్యద్ బాబా,, గౌర్ల పద్మ భాస్కర్,, ఎండి రిజ్వానా యాకూబ్,,పట్టణ అధ్యక్షులు భండారపు బిక్షపతి గౌడ్,, గుండ్లపల్లి నరసింహ గౌడ్,, శ్రీధర్ గౌడ్, ముక్కెర్ల బిక్షపతి, బూడిద జాని, స్థానిక నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# జనగామలో జాతీయ జెండా ఎగరవేసిన ప్రభుత్వ విప్

**తెలంగాణ వీణ/యాదరిగిగుట్ట:** జనగామ జిల్లా కేంద్రంలో ధర్మకంచ మినీ స్టేడియంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి జనగామ జిల్లా అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికారు. జనగామ జిల్లా పోలీస్ యంత్రాంగం గౌరవ వందనం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సమర్పించగా ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బీర్ల ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మూడు రంగుల తో కూడిన బెలూన్స్ ను గాలిలోకి వదిలేశారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన వాహనంలో జనగామ జిల్లా అధికారులకు అనాధికారులకు ప్రజలకు ప్రజాప్రతినిధులకు అభివాదం తెలిపారు. ఆ తర్వాత జనగామ జిల్లా అభివృద్ధికి సంబంధించిన సందేశాన్ని బీర్ల ఐలయ్య అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలు, ప్రవేట్ పాఠశాలలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను బీర్ల ఐలయ్య వీక్షించారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖలకు సంబంధిం చిన ఉత్తమ ఉద్యోగులకు, అవార్డులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష సందర్శించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతూ తెలంగాణ లోని అన్నీ వర్గాల అబివృదే లక్ష్యం గా వడివడిగా అడుగులు వేస్తుందన్నారు. ఇందులో భాగంగా మన జనగామ జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయుటతో పాటు అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు సామాజిక, ఆర్థికాభివృద్ధితో పాటు మెరుగైన విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు సమకూర్చడం, సమగ్ర మానవాభివృద్ధి కొలమానమన్నారు బీర్ల ఐలయ్య .



## మౌలాలీ ఆర్‌పిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తెలంగాణ వీణ, ఉప్పల్:** సికింద్రాబాద్ మౌలాలీ 7వ బెటాలియన్ రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ బిష్ణోయ్ జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రత్న సింగ్ నేతృత్వంలో ఈ బెటాలియన్‌లో కమాండో ప్లాటూన్ అద్భుతమైన ప్రదర్శన నిర్వహించారు. హైదరాబాద్,డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అనూప్ కుమార్ శుక్లా ముఖ్య అతిథికి స్వాగతం, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మరియు రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ గురించి తెలియజేసారు. చివరగా చిన్నారులకు క్రీడా పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనూప్ కుమార్ శుక్లా డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ హైదరాబాద్, జి. శ్రీనివాస్ అడ్జటెంట్, షేక్ కరీముల్లా అసిస్టెంట్ కమాండెంట్, జైమల్ శ్రీవాస్తవ అసిస్టెంట్ కమాండెంట్ పాల్గొన్నారు.





నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లిలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గోని జాతీయ జెండా ను ఎగురవేశారు. మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి , వైస్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, నాయకులు గండిఅంజయ్యగౌడ్ లతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.
– ( తెలంగాణవీణ-కీసర)

## చిల్కానగర్ డివిజన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో హాజరైన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్





**తెలంగాణ వీణ/ఉప్పల్:** 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని అనంతరం డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్కానగర్ మరియు అంబేద్కర్ నగర్, బీరప్ప గడ్డ సౌత్ ప్రశాంత్ నగర్ అసోసియేషన్, న్యూరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,ఉప్పల్ ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్ అసోసియేషన్, చిల్కానగర్ చౌరస్తాలో, బీరప్ప గడ్డ లైబ్రరీ వద్ద , కళ్యాణపురి ఇందిరానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ , కుమ్మరి కుంట వెల్ఫేర్ అసోసియేషన్, న్యూ రామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ , చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ ల లో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు అంబటి జగదీష్, విబి నరసింహ , ఎదుల కొండల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, మహమూద్, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, సకినాల ప్రసాద్, బాల్ రెడ్డి,రవీందర్ గౌడ్, అశోక్ చారి, ఆటో శీను రామాంజనేయులు , బాలు, షఫీ , హనీఫ్ మహమ్మద్ గౌస్, సుందర్, ప్రసాద్ చారి, శ్రీనివాస్ యాదవ్, జిల్లాల ప్రవీణ్, శ్యామ్, బాలు, బంటి, బొల్లం లక్ష్మణ్, హరీష్ రావు, నరసింహ చారి, మహిళా నాయకురాలు శైనాజీ, అనసూయ ,అంజలి, రాజ్యలక్ష్మి, మరియు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు వారి అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజయ హైస్కూల్‌లో "రెపరెపలాడిన మువ్వన్నెల జెండా"









**తెలంగాణ వీణ/కాప్రా:** విజయ హైస్కూల్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు దేశసరిహద్దుల్లో సైనికులు చేసే విన్యాసాలు, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, రుద్రమదేవి, ఝాన్సీరాణి మొదలైన స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేస్తూ చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వేషధారణలతో అబ్బురపరిచాయి. దేశభక్తి గీతాలు, విద్యార్థుల ఉపన్యాసాలు అలరించాయి. ఎన్సిసి ఎయిర్ వింగ్ అర్మీ వింగ్ కవాతు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొప్పునూరు బసప్ప మాట్లాడుతూ ఎందరో వీరులు స్వాతంత్ర్య పోరాటంలో దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టడం వల్ల మనకు ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేశ్వర్, డైరెక్టర్ వీణ, ప్రిన్సిపాల్ వెంగబాబు, ప్రధానోపాధ్యాయులు పద్మావతి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా లిటిల్ పెరెల్స్ హైస్కూల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ విద్యార్థులు దేశభక్తి చాటిన వీర నాయకులు , నారీమణులు గెటప్ లో వచ్చి స్పీచ్ ఇచారు. కాకతీయ నగరకు చెందిన ముత్తన్న మాధవి, కృష్ణమూర్తి కుమార్తె హేమశ్రీ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గెటప్ లో స్టేజ్ మీద స్పీచ్ ఇచ్చి అందరి మనల్ని పొందాది. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ , కాజా మహమ్మద్ గౌసుద్దీన్, ఉపాధ్యాయురాలు మెర్సి ,బహుమతులు ప్రధానం చేశారు.

– తెలంగాణ వీణ/మల్కాజ్గిరి

## పలు కాలనీలలో జాతీయ జెండాను ఆవిష్కరణ: కార్పొరేటర్ శ్రావణ్




**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో, మారుతి నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మల్కాజ్గిరి జిల్లా పరిషత్ , ఓల్డ్ మల్కాజ్గిరి వ్యాయామశాల రామ్ చందర్ ముదిరాజ్ , కృపా కాంప్లె శ్రీకృష్ణ నగర్ లో, నేరేడ్మెట్ డివిజన్ రైతు బజార్ పక్కన ఉన్న శ్రీ వెంకటేశ్వర అపార్ట్మెంట్లో, మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాంబాబు గౌలికర్ ఆనంద్ , శివానంద్, సంతోష్, మహేందర్ రాజు, సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి అమరవీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాయాలి

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఓయూ జాక్ చైర్మన్ డాక్టర్ కరాటే రాజు నాయక్..**



**తెలంగాణ వీణ /ఓయూ:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను 100 రోజుల్లో అమలు చేయనందుకు మాజీ మంత్రి శ్రీ హరీష్ రావు సవాలు మేరకు ఆగస్టు 15 వరకు ఆరు గ్యారెంటీలను మరియు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తానని చెయ్యని పక్షంలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తా అని రేవంత్ రెడ్డి చెప్పాడు దానికి తగట్టుగా ఆగస్టు15 నాటికి ఈ రోజు కు ఆరు హామీలను నెరవేర్చనందుకు 100% రైతులకు రుణమాఫీ చేయనందుకు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి..తెలంగాణ ప్రజలకు ఆలవి కానీ హామీలు ఇచ్చి అమలు చేయనందుకు ప్రజలు మోసం చేసి ఓట్లు దండుకున్నందుకు అమరవీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.. కాంగ్రెస్ పార్టీ నైజం మోసం చేయడం అని డాక్టర్ కరాటే రాజు నాయక్ తీవ్రంగా ధ్వజమెత్తారు.

## పద్మశాలి ఎన్నికలకు బూర మల్లేష్ ముమ్మర ప్రచారం



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** ఈ నెల 18 న జరుగనున్న రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష పదవి ఎన్నికలకు ముమ్మర ప్రచారాలు చేస్తున్నారు. సిద్దిపేట కు చెందిన బూర మల్లేష్ ముమ్మర పోటీలో ఉండగా గురువారం అమంగల్, కటాడా న్.కామారెడ్డి. జల్ పల్లి శివార్లలో పద్మశాలి సంఘ సభ్యులతో కలిసి ప్రచారం చేశారు. పద్మశాలి కుల సంఘాల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. సంఘానికి న్యాయం చేయాలని, తమను గెలిపిస్తే, పద్మశాలి సభ్యత్వం తప్పకుండా చేయించాలని, మార్కండేయ ఆలయానికి నిధులు వచ్చేలా సహకరించాలని, తప్పకుండా గెలిపిస్తామని సంఘ సభ్యులు తీర్మాణం చేశారు. సంఘ ముఖ్య నాయకులు వెంకట నారాయణ మాట్లాడుతూ గతంలో ఎంతో కష్టపడి రాజ్ కుమార్‌ను అధ్యక్షులు చేస్తే, కనీసం ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు. ఇప్పుడు ఎలా ఓట్లు వేస్తారని. ప్రశ్నించారు. చిన్నపట నుండీ మొగ్గం నేస్తూ చదువుతూ ఉపాధ్యాయునిగా, ఎంతో మందికి సేవలందించను. నా మంచి తనమే నన్ను తప్పకుండా గెలిపిస్తుందన్నారు. సంఘం అధ్యక్షులు బాల కృష్ణ. గాజుల శ్రీనివాస్. దుర్గయ్య. రవి గోవింద్ సహర్షలు పాల్గొన్నారు.

## లాలాపేట్ శ్రీ దుర్గా హైస్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**తెలంగాణ వీణ/తార్నాక:** లాలాపేట్ లోని శ్రీ దుర్గ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్కూల్ కరస్పాండెంట్ మచ్చ నర్సింహారెడ్డి విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వృత్యాలు, క్లాసికల్ డాన్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆహుతులను అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ నర్సింహా రెడ్డి బహుమతులను అందజేసి అభినందించారు.

## తార్నాకలోని లండన్ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**తెలంగాణ వీణ/తార్నాక:** తార్నాకలోని లండన్ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకు న్నారు. మువ్వన్నెల జెండాను ఎగరవేసి స్వాతంత్ర సమరవీరులను స్మరించుకున్నారు. స్థానిక టిఆర్ఎస్ నాయకులు గుండెల్లి మధుకర్ ,వార్డ్ మెంబర్ యాదగిరి వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ శామ్యూల్ జాన్, సెంటర్ హెడ్ మోనికా వనమామల, బిందు సలీనా కో-ఆర్డినేటర్,స్వప్న అసిస్టెంట్ సెంటర్ హెడ్ పాల్గొన్నారు.

## మౌలాలి చౌరస్తాలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మౌలాలి చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో BRS సీనియర్ నాయకులు ఉద్యమ కారులు Md ఉస్మాన్ , భాగ్య నంద రావు , BRS సీనియర్ నాయకులు Md అమీనుద్దీన్ Md ఇబ్రహీం BRS సీనియర్ మహిళా నాయు కురాలు. ఉషశ్రీ. 138 దివిజన్ ప్రెసిడెంట్ సత్తయ్య గారు BRS సీనియర్ కార్యకర్తలు శైలెందర్. దినేష్ మారుతి ప్రసాద్. పోచయ్య సంతోష్ నాయుడు. సాయి. నవాబు చందు జియా జూబెర్ ఇతర BRS అభిమానులు పాల్గొన్నారు

## నేరేడ్మెట్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు నేరేడ్మెట్ ఎక్స్‌రోడ్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సినీ నాయకులు చెన్నారెడ్డి, ఎస్సార్ ప్రసాద్, చంద్రశేఖర్, ఇందిరా ప్రియదర్శిని, ఆంద్రూస్, శంకర్రావు , రాజు తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.. బీజేపీ నాయకులు గోపాల్ గౌడ్..



**తెలంగాణ వీణ/నాచారం:** 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ ఎం టి నగర్ మసీద్ వద్ద మైనారిటీ సోదరులు అన్వర్,సోను ల ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## లాలాపేట్ భజన సమాజం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడులు



**తెలంగాణ వీణ/తార్నాక:** ఎస్ఎస్ఆర్ బిఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సమాజం కమిటీ సలహాదారు రాందాస్ కృష్ణారావు, ప్రకాశరావు, పాండురంగం, వీరసామి, అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ప్రమోద్ కుమార్, మహేంద్ర, శ్రీధర్, పోచయ్య,తిరుమలేష్, హరి శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా ఓటేసి గెలిపించుకోండి: రాష్ట్ర పద్మశాలి అధ్యక్ష అభ్యర్థి బూర మల్లేష్



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** పద్మశాలి కుల భాంధవులకు. అందుబాటులో ఉంటూ స్వంత ఖర్చులతో పద్మశాలి సంఘాలను ఏక దాటిపై నడిపిస్తున్న బూర మల్లేష్ ను గెలిపించాలని పద్మశాలి సంఘం రాష్ట్ర కన్వీనర్ అధ్యక్ష అభ్యర్థి బూర మల్లేష్ పేర్కొన్నారు. హైదారాబాద్ లో సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణా రాష్ట్ర పద్మశాలి సంఘానికి 5 కోట్ల రూపాయలతో పద్మశాలి భవనం నిర్మించాలనే సంకల్పం తో,రాష్ట్ర పద్మశాలి సంఘాన్ని,పద్మశాలీలను,అభివృద్ధి పతంలోసుకెళ్లడానికి కంకణం కట్టుకున్నమన్నారు. పద్మశాలి కుల సంఘాలకు ఏ సమస్య వచ్చినా,పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నేను రాజకీయంగా డబ్బు సంపాదించాలని లేదు. పద్మశాలి కుల సంఘాలకు సేవ చేయడానికి రాష్ట్ర అధ్యక్షులుగా పోటీ చేస్తున్నామని 35 వేల మెజారిటీతో గెలుస్తమనే నమ్మకం ఎంతైనా ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ అంకం మురళి ధర్. అల్లి గోవింద్.ఐ నంపూడి హర్షవర్ధన్ తది తరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ నారాయణ పాఠశాలలో అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య వేడుకలు





**తెలంగాణ వీణ/నాచారం:** బోడుప్పల్ నారాయణ పాఠశాలలో 78వ స్వాతంత్ర సంబురాలు ఘనంగా నిర్వహించారు. బ్రిటీష్ ధ్యాస శృంఖలాల నుండి విముక్తిని పొంది సొంత రాజ్యంగా ఏర్పరచుకొని ప్రపంచ రాజ్యాలతో భారత దేశ ఘనతను నిలిపి మనకు స్వతంత్ర స్వేచ్ఛావాయువును అందించిన మహనీయుల త్యాగాలకు గుర్తుగా జరుపుకునే పండగ... జాతి, కుల, మత, భాష, ప్రాంత, మరే ఇతర భేదాలు చూపకుండా జరుపుకునే మన జాతీయ పండగ అరగరంగ వైభవంగా జరుపుకోవటం జరిగినది. జ్యోతి ప్రజ్వలన జండా వందనంతో మొదలయ్యి, ఎన్నో సాంస్కృత అంశాలతో విద్యార్థినీ విద్యార్థుల భాగస్వామ్యం అందరినీ అలరించింది. దేశనాయకులను వారి త్యాగాలను స్మరిస్తూ విద్యార్థుల ఉపన్యాసాలు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వటం జరిగినది. వ్యాసరూపు, చిత్రలేఖన, చెస్, మొదలయిన వాటిలో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ వారికి ప్రధానోపాధ్యాయులు అభినందన పత్రాలు అందించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ జి జోన్ ఎ.జి.ఎం. బాలపరమేశ్వర్ మాట్లాడుతూ.. విద్యార్థులు అన్నీ రంగాలలో చురుకుగా పాల్గొనాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ, మహేశ్వరి లు మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతోపాటు జాతీయ భావాలు అవసరమని, విద్యార్థుల యొక్క కర్తవ్యాలను గుర్తు చేస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిన్ని విద్యార్థులను, అన్ని వేళలా సహాయాన్ని అందించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. చివరగా ఈ సంబూరాలు మిఠాయిలు పంపకంతో ముగిసింది.

# నిరాడంబరంగా కార్మిక నేత మోతె శోభన్‌రెడ్డి జన్మదినం

**- గోల్కొండ కోట వద్ద శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి -తార్నాకలో కార్మిక నాయకులు, స్థానికుల రాకతో సందడి -భారీ కేక్ కట్ చేసి, టపాసులు కాల్చిన అభిమానులు**





**తెలంగాణ వీణ/తార్నాక:** స్ఫూర్తిమంతమైన స్వాతంత్ర్య దినోత్సవం నాడు కార్మిక నేత, తెలంగాణ ఉద్యమకారుడు, టీటీయూసీ కార్మిక విభాగం వ్యవస్థాపక అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. తార్నాకలోని నివాస ప్రాంగణానికి ఉదయం నుంచే కార్మిక, విద్యార్థి నాయకులు, కార్మికులు, తార్నాక డివిజన్ ప్రజలు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డితో కలిసి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గోల్కొండ కోట వద్ద తెలంగాణ సర్కారు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల ప్రాంగణానికి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డితో కలిసి వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా శోభన్‌రెడ్డిని ఆత్మీయంగా పలకరించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం తార్నాకకు చేరుకున్న సందర్భంగా కార్మిక నాయకులు, పార్టీ నాయకులు, అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. ఒక్కొక్కరుగా శోభన్‌రెడ్డి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. విజయ డ్కెరీ మినీ లారీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ఉద్యమ కారులు, తార్నాక డివిజన్‌వాసులు, కార్యకర్తలు హాజరై భారీ గజమాలతో సత్కరించారు. పలువురు నాయకులు, ఉద్యమకారులు మాట్లాడుతూ.. కార్మికుల ఆదరాభిమా నాలు చూరగొన్న శోభన్‌రెడ్డి, వారి హక్కులు, సంక్షేమ కోసం ఎంతగానో పాటుపడ్డారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకున్న నాటి నుంచి తన సతీమణి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక రాష్ట్ర గళాన్ని వినిపించారని తెలిపారు. రానున్న రోజుల్లో చట్టసభల్లోకి అడుగుపెట్టి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. తన పట్ల అభిమానాన్ని చూపి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన ధ్యేయంగా తన కార్యాచరణా కొనసాగుతుందని తెలిపారు. తన జీవితం ప్రజాసేవకే అంకితమని ఈ సందర్భంగా మోతె శోభన్‌రెడ్డి ఉద్ఘాటించారు.

## చిన్నక్రాంతి కాలనీలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ/నాచారం:** అమర వీరుల త్యాగాల ద్వారా సిద్ధించిన స్వాతంత్ర్యం స్ఫూర్తితో ముందుకు సాగి మన హక్కులను కాపాడుకుందామని గోరిగే నర్సింహ కురుమ అన్నారు. మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిన్నక్రాంతి కాలనీలో జి ఎన్ కే కార్యాలయం ఆవరణలో జాతీయ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జి ఎన్ కే కన్స్ట్రక్షన్ అధినేత గోరిగే నర్సింహ కురుమ మాట్లాడుతూ...కాలనీ వాసులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటీషు బానిస సంకెళ్లు తెంచి... స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పర్వదినమని పేర్కొన్నారు. అహింస, సత్యాగ్రహం అనే శక్తివంతమైన ఆయుధాల వల్ల దేశానికి స్వాతంత్ర సాధన సాధ్యమైంది. బ్రిటిష్ రూల్ నుంచి విముక్తి లభించింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో చిందం భాస్కర్ కురుమ , కొలుకులపల్లి శ్రీనివాస్, బాపిరాజు, విక్రమ్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, సంజీవ్ ,ఆంజనేయులు , రాజేందర్ రెడ్డి, మల్ల మల్లేష్ కురుమ, సంతోష్ కుమార్, శ్రీనివాస్ చారి, యాదగిరి గౌడ్ రవీందర్, ప్రవీణ్ కురుమ, ప్రవీణ్ యాదవ్, చిందాల మల్లేష్ కురుమ, సందేల సతీష్, పుప్పాల సతీష్ కురుమ శివరాత్రి నరేష్, మరాఠి మల్లేష్ కురుమ, రాజు గౌడ్, పాలడుగు రమేష్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన స్వతంత్ర దినోత్సవ సంబురాలు





**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ ఫోరమ్ మాల్ వద్ద రాజీవ్ సర్కిల్ లో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సంబురాలు అంబరాన్ని అంటాయి, అందులో భాగంగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద, జాతీయ జెండా ని ఎగరవేశారు, ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ , కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ,రాజేష్ గౌడ్ ,సినియర్ కాంగ్రెస్ లీడర్ ఆధ్వర్యంలో, 50 మంది యూత్ బైక్ ర్యాలీగా 20 కార్లతో, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అనేకమైన సీనియర్ నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని, జాతీయ గీతాన్ని ఆలాపించి సెల్యూట్ చేస్తూ, స్వతంత్ర భారత్ కి జై అనే నినాదాలతో ఫోరమ్ మాల్ సర్కిల్ అంతా దద్దరిల్లిపోయింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి బ్లాక్ వేణు తూము, బి సంజీవరావు, జిల్లా కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర. డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండి అరవింద్ రెడ్డి. సీనియర్ కాంగ్రెస్ లీడర్ రాజేష్ గౌడ్. మేకల మైఖేల్, గొట్టిముక్కల వెంకట్. బ్లాక్ రేష్మ బి గోపాల్ చౌదరి. సీనియర్ నాయకులు జార్జ్ హెర్బట్. 115.డివిజన్‌అధ్యక్షులు కృష్ణా రాజ్పుత్ . డివిజన్ కార్యదర్శి లక్ష్మి అరవింద. ఉపాధ్యక్షులు పొడుగు అప్పారావు. రంగస్వామి. లుంగీ రాజు. రాజు ముదిరాజ్. నల్లికాంత్. శ్రీకాంత్. లక్ష్మీనారాయన , మక్దూం. కొమ్ము బాబు. గిరి. సూరిబాబు. వనజ. విజయలక్ష్మి. చిన్నా విజయ. అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలోని వివిధ డివిజన్లలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులు, దేశం కోసం చేసిన త్యాగం గురించి, నేటి యువత తెలుసుకుని, దేశ భవిష్యత్ పౌరులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు ఎమ్మెల్యే కృష్ణారావు,78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి, స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో జెండా అవిష్కరించారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో, అలాగే మూసాపేట్, గుడ్ షెడ్ రోడ్ దగ్గర జెండా అవిష్కరించారు. ఆ మహానుభావుల త్యాగం గురించి నేటి యువత తెలుసుకుని, దేశ భవిష్యత్ పౌరులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించడమే కాకుండా, వారు స్వయం సమృద్ధి సాధించి భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, శిరీషా బాబురావు, మందాడి శ్రీనివాస్ రావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్ట్రీట్ వెండర్స్ హాకర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ స్ట్రీట్ వెండర్ హాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు సర్వీస్ రోడ్ లో జెండా ఆవిష్కరణ చేసారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్ట్రీట్ వెండర్ హాకర్ యూనియన్ అధ్యక్షుడు వెంకట్ మోహన్ పాల్గొన్నారు వీరి తో పాటు ఆర్. అనిల్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి, బి. రఘు, మల్లేష్, ఉపేందర్, నిర్మల, అధ్యక్షత వహించారు, కెవి. సుబ్బారావ్ ,సాయి కుమార్, రాము, శివ, సంతోష్ పాటిల్, తేజ, ప్రేమ్, నాగేష్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**తెలంగాణ వీణ/తార్నాక:** టిడిపి డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మాణికేశ్వర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలుగు మూవీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సినీ నటులు శివాజీ రాజా ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోప్రభాకర్ , అశోక్ , శివ , ఓర్సు శేఖర్, వినోద్ , రాజేష్ , నర్సింగ్, రాం చరణ్ , సహాదేవ, మహేష్, ఏముల కృష్ణ, బాబు, గోపి, నాగరాజు , గోవింద్, బి. విజయ్ , బబ్లూ, తిరుపతి, యాదగిరి, గిరిబాబు, పవన్, నరసింహ, చెర్రీ ,సతీష్ , చిలుక రాము, సాయి, నితీష్, ధనుష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జలమండలి కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మెట్రో వాటర్ సప్లయ్, శివరేజ్ బోర్డు అలియాబాద్ సెక్షన్ రిజర్వాయర్ లో మేనేజర్ ముక్రమ్ బాబా జెండా ఆవిష్కరణ చేసారు. జేటివో, ముఖ్రం ,వర్క్ ఇన్స్పెక్టర్, అన్వర్, రవి, సర్వేశ్, తోటి ఉద్యోగులు పాల్గొన్నారు.

## తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండా పండుగ..

**తెలంగాణ వీణ/తార్నాక:** 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈరోజు తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మరియు టీ టీ యూ సీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పవన్ కళ్యాణ్, నవీన్ రెడ్డి మరియు స్థానిక కాలనీ వాసులు జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ/ సిద్దిపేట జిల్లా:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేకవర్ధన్ మాట్లాడుతూ" దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇక స్వాతంత్రం కోసం అనేకమంది వీరుల ప్రాణాలకు పణంగా పెట్టి పోరాడిన కారణంగా ఈరోజు మనము స్వేచ్ఛా వాయువుల్ని పిలుస్తా ఉన్నాం వచ్చినటువంటి స్వాతంత్రాన్ని ప్రపంచంలోనే భారతదేశాన్ని గురు స్థానంలో ఉంచే విధంగా దేశ ప్రజలు పాటుపడాలని విద్యార్థి పరిషత్ విన్నవించుకుంటుంది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి పౌరులు కూడా బాధ్యతాయుతమైన నడుచుకోవాలని ఏబీవీపీ సమాజానికి విన్నవించుకుంటుంద. అలాగే దేశంలో ఉన్నటువంటి పౌరులు



అందరూ కూడా దేశ హితం కోసం ,దేశం భద్రత కోసం ఎల్లప్పుడూ ముందుండాలని పిలుపునిస్తుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పర్శారాం, ఫణీంద్ర,భీమన, అనీష్,రాకేష్ ,లోకేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# చుంచనకోట గ్రామ 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :**సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచనకోట గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జండాకార్యక్రమం ఎగరవేసి నిర్వహించడం జరిగింది ఎందరోవీరుల త్యాగ ఫలం రెపరెపలాడే మువ్వన్నెల జెండా నీడన స్మరిద్దాం భారతమాత ముద్దుబిడ్డల త్యాగ నిరతిని మరిచి పోగలమా క్విట్ ఇండియా ఉద్యమాన్ని, ఉప్పు సత్యాగ్రహాన్ని జలియన్ వాలాబాగ్ ఉదంతాన్ని అహింసా వాదంతో ఆంగ్లేయులను వణికించి భారతావనిని ఏకతాటిపై నిలిపిన గాంధీజీని ఆజాద్ హిందు ఫౌజ్ దళాన్ని నిర్మించి శత్రువు లకు సింహస్వప్నమైన నేతాజీని,ఉరికొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్ ని సిస్తు రద్దు కోసం బ్రిటీస్ ప్రభుత్వంతో పోరాడిన వీర పాండ్య కట్టబ్రహ్మణని, ఆంగ్లేయుల గుండెలపై బాణాలతో



గర్జించన మన్యం వీరుడు అల్లూరిని, స్వాతంత్ర్యం నాజన్మ హక్కు అని నినదించిన లోకమన్యుడిని స్వరాజ్యం కోసం పోరాడిన వీర నారీమణి ఝాన్సీ లక్ష్మీభాయ్, చెన్నమ్మ అనిబిసెంట్ సుచేతా కృపలానీ సరోజినీ నాయుడు వంటి త్యాగ వనితలను 1857 నాటి మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధానికి పదేళ్ళ ముందే, బ్రిటిషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసి స్వతంత్ర్యోద్యమ వీర మరణం పొందిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జాతీయ గీతం రచించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యవందే మాతరం రచయిత బంకిం చంద్ర ఛటర్జీరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మొదటి ప్రధాని నెహ్రూ మరియు తొలి రాష్ట్రపతి సర్వేపల్లి ఇలా ఎందరో మేధావులను జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు, ప్రజలందరికీ కడుపు నింపే రైతులకు అంబేద్కర్ యువజన సంఘం గ్రామ పెద్దలు గ్రామాలను ప్రజలు పాల్గొన్నారు

## అశ్విన్ డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఏండి గిరి గౌడ్ గడ్డమీది.....





**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** ఆకాశాన్ని తాకి ఎగిరే మువ్వన్నెల జెండా, ప్రపంచానికే భారత్ విశ్వగురువని చాటి చెబుతుందని మల్కాజిగిరి ప్రింట్ మీడియా కో అపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు,మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ గిరి గడ్డమీది,పేర్కొన్నారు. స్వాతంత్ర వేడుకల్లో భాగంగా నేరెడ్ మెట్ ఓల్డ్ పిఎస్ చౌరస్తాలో ఉన్న అశ్విన్ మెడికల్ సెంటర్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జాతీయ జెండా పండుగను ఆసుపత్రి సిబ్బంది నిర్వహించారు. అశ్విన్ దయాగ్నోస్టిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ గడ్డమీది గిరి గౌడ్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనుల ఫలితమే మనకు స్వాతంత్రం సిద్ధించిందని స్వాతంత్ర సమరయోధులను మరవకుండా వారి అడుగుజాడల్లో నేటి యువత దేశాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. జెండా పండుగ కార్యక్రమంలో అశ్విన్ మెడికల్ సెంటర్ ల్యాబ్ ఇన్చార్జి శివ గౌడ్ సిబ్బంది భరత్ గౌడ్, అరుణ్ , రామన్, సునీత, హేమ, అపర్ణ, నందిని, మన్యార్, రోహన్, భాను, రిచా తదితరులు పాల్గొన్నారు.

## నూతన మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ





**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం నేరేడ్మెట్ రాచకొండ సిపి కమిషనర్ ఆఫీస్ ముందు ప్రాంగణంలో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయంలో జాతీయ జెండాను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విల్సన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విల్సన్ మాట్లాడుతూ మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులు గత కొంతకాలం ఆలస్యం అయ్యింది, త్వరలో నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, అధికారుల సహకారంతో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ రానున్న భావితరాల జర్నలిస్టులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, జనరల్ సెక్రెటరీ బాలాజీ గౌడ్, ట్రెజరర్ గిరి గౌడ్, అక్కల్ రాజు గౌడ్, శివ, అనబత్తుల రమేష్, నాయుడు, చారి, సువర్ణ ,ప్రియాంక. సహదేవ్ అలీ, మనోజ్, తుపాకుల రమేష్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 10 కిలోల పప్పు ధన్యాలతో 10అడుగుల భారీ మువ్వన్నెల జెండాను రూపొందించి దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

**తెలంగాణ వీణ/సిద్దిపేట్ జిల్లా:** 78వ స్వాత్రంత్ర దినోత్సవ శుభ సందర్భంగా వినూతన ఆలోచనలతో 10కిలోల పప్పు ధాన్యాలతో 10అడుగుల రేపరేపలాడే భారీ మువ్వన్నెల జెండాను 2రోజులు శ్రమించి అత్య అద్భుతంగా చిత్రించి గురువారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ భిన్నత్వంలో ఎకత్వానికి ప్రతీక మన భారదేశం అన్నారు. ఎ తల్లి నినుగన్నదో ఆ తల్లినే కన్న భూమి గొప్పదన్నారు. అటువంటి భరతభూమి చిత్రాన్ని నా కళతో ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనతో చిత్రించి ఆ తల్లి ఋణం తీర్చుకునే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్ననన్నారు. కాషాయంకు ఎర్రపప్పు, తెలుపుకు బియ్యం, ఆకుపచ్చకు పెసరపప్పు వాడానని తెలుపారు.






రాజ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారిని మర్యాపూర్వకంగా కలిసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి.

– తెలంగాణ వీణ/తార్నాక:

## నాయకులు మోతే శోభన్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు..





**తెలంగాణ/ తార్నాక:**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీ టీ యు సి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు తార్నాకలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి , పవన్ కళ్యాణ్ ,నవీన్ రెడ్డి, మినీ లారీ అసోసియేషన్ సభ్యులు, వివిధ పార్టీల ముఖ్య నేతలు కార్యకర్తలు నాయకులు తరలివచ్చి మోతే శోభన్ రెడ్డి ని శాలువాతో సత్కరించి పూల బోకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సంఘాలు నాయకులు తీసుకువచ్చిన కేకు ను కట్ చేసి అన్నదానం నిర్వహించారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు శోభన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కరాటేలో ప్రతిభ చూపిన రామకృష్ణ, రఘురాంలను అభినందించిన ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ రహమత్



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** స్వాత్రంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రగతి స్కూల్ లో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. కరాటే పోటీలో గజ్వేల్ కు చెందిన రామకృష్ణ, రఘురాం లు కరాటేలో అద్భుతంగా రాణించారు. ఈ సందర్భంగా ప్రగతి స్కూల్ ప్రన్సిపాల్ రెహమత్ అన్నదమ్ములను ఇద్దరిని ప్రత్యేకంగా అభినందించారు. మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే సాధించనిది ఈ ప్రపం చంలో లేదన్నారు. ఉన్నంత శిఖరాలకు ఎదగాలని కోరారు.

## స్వామివారి సేవలో మంచి ప్రతిభ కనబరిచిన ఆలయ ఉద్యోగి సలీం బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్...

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉద్యోగి ఎస్ కే సలీం ఉద్యోగ రీత్యా మంచి ప్రతిభ గుర్తించి.. బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్ అందజేసిన దేవస్థాన చైర్మన్ నరసింహ మూర్తి, ఈఓ భాస్కరరావు.. దేవస్థానంలో ప్రతీ ఉద్యోగులు భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా చూడాలి, వృతి రీత్యా క్రమశిక్షణ పాటించాలనిఈఓ భాస్కరరావు అన్నారు.




G9 TV తెలుగు

తెలంగాణ వీణ

For Advertisements
8328209811

Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# డే/నైట్ టెస్టులు భారత్‌లో నిర్వహించడం లేదు



ప్రపంచంలోనే ధనిక బోర్డు అయిన బీసీసీఐ ఆధ్వర్యంలో ఇప్పటివరకు కేవలం మూడు మ్యాచులే జరిగాయంటే ఆశ్చర్యపోవాల్సిన విషయమే. భారత్‌లో పింక్ టెస్టులు ఎందుకు నిర్వహించడం లేదో బీసీసీఐ కార్యదర్శి జై షా సమాధానం ఇచ్చారు. వచ్చే నెలలో భారత్ పర్యటనకు బాంగ్లాదేశ్ రానుంది. ఈ రెండు పర్యటనలో టెస్టులు, మూడు టీ20లు జరగనున్నాయి. తాజాగా జై షా మాట్లాడుతూ%ొ% 'భారత్‌లో పింక్ టెస్టులు ఆడకూడదనే నిబంధనలు లేవు. మన స్టేడియాల్లో డే/నైట్ మ్యాచ్‌లు ఆడితే రెండు రోజుల్లోనే ఫలితం వస్తుంది. దాంతో అభిమానులు, బ్రాడ్‌కాస్టర్లు ఆర్థికంగా నష్టపోతారు. టెస్టు మ్యాచ్ కోసం ఫాన్స్ ఐదు రోజుల పాటు టికెట్‌ను కొనుగోలు చేస్తాడు. కేవలం 2-3 రోజుల్లోనే మ్యాచ్ ముగిసిపోతే తీవ్ర నిరాశకు గురవుతాడు. మిగతా రోజులకు రిఫండ్ ఉండదు' అని అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న జాతీయ క్రికెట్ అకాడమీ కొత్త క్యాంపస్‌లో అథ్లెట్లకు సైతం సేవలు అందిస్తామని జై షా చెప్పారు. 'నీరజ్ చోప్రా వంటి ఒలింపిక్ అథ్లెట్లకూ మెరుగైన సేవలు అందించాలన్నదే మా లక్ష్యం. త్వరలోనే కొత్త ఎన్‌సీఏను ప్రారంభిస్తాం. ఇందులో మూడు ప్రపంచస్థాయి మైదానాలు, 45 ప్రాక్టీస్ పిచ్‌లు, ఇండోర్ క్రికెట్ పిచ్‌లు, ఒలింపిక్ సైజ్ స్విమ్మింగ్ ఫూల్ తదితర సదుపాయాలు ఉన్నాయి. మౌలిక వసతులు అందరు క్రీడాకారులకు ఉపయోగపడతాయి' అని చెప్పుకొచ్చారు.

ఇటీవలి కాలంలో ప్రతి సిరీస్‌లో ఒక్క డే/నైట్ టెస్టు (పింక్ టెస్టు) అయినా ఏర్పాటు చేయడం సాధారణమైంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ దేశాల్లో ఎక్కువగా పింక్ బాల్ టెస్టులు జరుగుతున్నాయి. భారత్ వేదికగా జరిగే సిరీసుల్లో మాత్రం పింక్ టెస్టు ఆడటం లేదు. చివరిసారిగా 2022లో శ్రీలంకతో భారత్ తలపడింది.



# క్రీడాకారులకు గుడ్ న్యూస్ చెప్పిన జై షా..

ఇటీవలే పారిస్ ఒలింపిక్స్ 2024 ముగిసింది. ఈసారి భారతదేశం నుంచి 117 మంది అథ్లెట్ల బృందం పాల్గొనగా.. అందులో దేశానికి 1 రజతం, 5 కాంస్య పతకాలు మాత్రమే వచ్చాయి. అయితే ఇప్పుడు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) సెక్రటరీ జై షా క్రీడాకారులకు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో కొత్త జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) సిద్ధమవుతుందని.. ఇందులో క్రికెటర్లతో పాటు జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా సహా ఇతర అథ్లెట్లు కూడా ప్రాక్టీస్ చేయగలరని ఆయన చెప్పారు. వారికి అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తామన్నారు. భారత అథ్లెట్లను ఆదుకునేందుకు బీసీసీఐ ఎప్పుడూ ముందుంటుందని జై షా అన్నారు. 'నీరజ్ చోప్రా వంటి ఒలింపిక్ ప్లేయర్‌లకు కూడా దీన్ని అందుబాటులో ఉంచబోతున్నాం' అని బీసీసీఐ కార్యదర్శి ఓ జాతీయ మీడియా సంస్థకి తెలిపారు. నేషనల్ క్రికెట్ అకాడమీ (%చీజూ%) బెంగళూరులో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నగరంలో కొత్త ఎన్ సీఈ కూడా దాదాపు పూర్తయింది. వచ్చే నెలలో దీనిని ప్రారంభించనున్నారు. బీసీసీఐ యొక్క అతిపెద్ద ప్రాజెక్టలలో హై పెర్ఫార్మెన్స్ సెంటర్ కూడా ఒకటి. ఇటీవల జై షా నీరజ్ చోప్రాను కలిశారు. అప్పుడు బీసీసీఐ కార్యదర్శి డబుల్ ఒలింపిక్ పతక విజేత నీరజ్‌తో మాట్లాడుతూ.. క్రికెటర్లు కానివారికి కూడా అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఇప్పుడు జే షా తన వాగ్దానాన్ని నెరవేర్చారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'నేను అక్టోబర్ 2019 లో బాధ్యతలు స్వీకరించాను. కరోనా కారణంగా 2 సంవత్సరాలు కార్యాలయం మూతపడి ఉంది. సెకండ్ వేవ్ అప్పుడు (2022లో) వచ్చినప్పుడు.. ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాం. నా మొదటి పదవీ కాలంలోనే ఈ ప్రాజెక్టుకు పునాది పడినందుకు సంతోషిస్తున్నను." అని తెలిపారు.



# సంజూ శాంసన్‌కు దక్కని చోటు..

సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కానున్న దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీ 2024 కోసం బీసీసీఐ సెలెక్టర్లు బుధవారం నాలుగు జట్లను ప్రకటించారు. శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, అభిమన్యు ఈశ్వరణ్, శ్రేయస్ అయ్యర్‌లను కెప్టెన్‌లుగా ఎంపిక చేశారు. అయితే దులీప్ ట్రోఫీకి టీమిండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్‌ను బీసీసీఐ సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. వికెట్ కీపర్‌లుగా ధ్రువ్ జురెల్, ఎన్ జగదీషన్, అభిషేక్ పోరెల్, ఇషాన్ కిషన్, కేఎస్ భరత్‌లకు అవకాశం ఇచ్చారు. ఐపీఎల్ 2024లో అదరగొట్టిన సంజూ శాంసన్‌కు టీ20 ప్రపంచకప్ 2024లో చోటు దక్కింది. మెగా టోర్నీకి ఎంపికైనా.. ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు. ఇటీవల శ్రీలంక పర్యటనలో వచ్చిన రెండు అవకాశాలను సంజూ వృథా చేసుకున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దాంతో సంజూని సెలెక్టర్లు పూర్తిగా పక్కనపెట్టారు. సంజూ ఎంపిక కాకపోవడంపై సోషల్ మీడియాలో అతడు మరోసారి చర్చల్లోకి వచ్చాడు. సంజూకు మరోసారి అన్యాయమే జరిగింది' అని కొందరు.. 'పాపం సంజూ' అని మరికొందరు అంటున్నారు. ఐపీఎల్‌లో ఇరగదీస్తాడు కానీ జాతీయ జట్టులో రాణించడు అనే అపవాదు సంజూ శాంసన్‌కు ఉంది. ఐపీఎల్ ప్రదర్శనతో భారత జట్టులో చోటు దక్కించుకుని.. అంతర్జాతీయ మ్యాచ్‌లలో చేతులెత్తేస్తాడు. తాజాగా కూడా ఇదే జరిగింది. ఇక సంజూ కెరీర్ క్లోజ్ అయినట్టే అని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. భారత్ తరపున 30 టీ20లు, 16 వన్డేలు ఆడి.. 1000 పరుగులు కూడా చేయలేదు. ఐపీఎల్‌లో 168 మ్యాచ్‌లలో 4419 రన్స్ చేశాడు.

# విదేశీ కోచ్‌లపై అప్పుడు విసుర్లు.. ఇప్పుడు ఇద్దరూ వాళ్లే.. ఇదెక్కడి న్యాయం గౌతీ భాయ్

భారత క్రికెట్ జట్టుకు కొత్త హెడ్‌కోచ్‌గా వచ్చిన మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ కోచింగ్‌లో తనదైన ముద్ర వేసే దిశగా అడుగులు వేస్తున్నాడు. ఇటీవలే కోచ్ పదవి చేపట్టిన గంభీర్‌కు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. శ్రీలంక పర్యటనలో టీ20 సిరీస్ గెలిచినా వన్డే సిరీస్ మాత్రం భారత్ దారుణంగా ఓడిపోయింది. ఇదిలాఉండగా టీమిండియాకు బౌలింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికా మాజీ పేసర్ మోర్నీ మోర్కెల్ నియమితుడవగా అతడి నియామకంపైనా క్రికెట్ అభిమానులు భిన్న వాదనలు వినిపిస్తున్నారు. కోచ్‌గా కాకమునుపు విదేశీ కోచ్‌లపై నోరు పారేసుకున్న గౌతీ భాయ్ ఇప్పుడు తన కోచింగ్ సిబ్బందిలో ఇద్దరు ఫారెన్ కోచ్‌లనే పెట్టుకోవడంపై నెటిజన్లు మండిపడుతున్నారు.ప్రస్తుతం గంభీర్ సహాయక సిబ్బందిలో అసిస్టెంట్ కోచ్‌గా అభిషేక్ నాయర్‌తో పాటు నెదర్లాండ్స్‌కు చెందిన ర్యాన్ డస్కటె ఉన్నారు. తాజాగా వీరికి మోర్కెల్ కూడా జతకలిశాడు. రెండేండ్ల క్రితం ఫిక్కీ నిర్వహించిన ఓ సమావేశంలో గంభీర్ మాట్లాడుతూ 'గడిచిన ఐదారేండ్లుగా భారత క్రికెట్ జట్టుకు భారతీయులే కోచ్‌లుగా ఉంటున్నారు. మన క్రికెటర్లు మన జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయి. ప్రస్తుతం రాహుల్ ద్రావిడ్ అయినా గతంలో రవిశాస్త్రి, కుంబ్లే ఆ దిశగా మంచి ఫలితాలు రాబడుతున్నారు. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగాలి. ఈ ఫారెన్ కోచ్‌లకు మనం అత్యధిక ప్రాధా న్యతనిస్తాం. కానీ వాళ్లు కేవలం ఇక్కడికి వచ్చి కోటానుకోట్ల రూపాయలు పోగేసుకుని జట్టును నాశనం చేసి వెళ్తారు..' అని వ్యాఖ్యానించాడు.





# విదేశీ గడ్డపై విశ్వరూపం చూపించిన యుజ్వేంద్ర చాహల్

చాలా కాలం పాటు భారత జట్టుకు దూరమైన స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కౌంటీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. అరంగేట్రం మ్యాచ్ లోనే పంజా విసిరాడు. బుధవారం అతను నార్తాంప్టన్‌షైర్ కు అరంగేట్రం చేశాడు. తన అరంగేట్రం మ్యాచ్ లోనే మాజీ కౌంటీ జట్టు కెంట్ స్పిట్ ఫైర్స్ పై 10 ఓవర్లలో 14 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. అంతేకాదు., ఈ సమయంలో అతను 5 మెయిడెన్ ఓవర్లు కూడా వేశాడు. చాహల్ ప్రదర్శనతో, నార్తాంప్టన్ షైర్ 9 వికెట్ల తేడాతో కెంట్ స్పిట్‌ఫైర్స్ ను ఓడించింది. చాహల్‌తో పాటు జస్టిన్ బ్రాడ్ కూడా బాగా బౌలింగ్ చేశాడు. అతను 16 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. చాహల్, బ్రాడ్ అద్భుత బౌలింగ్ కారణంగా ప్రత్యర్థి జట్టు 35.1 ఓవర్లలో 82 పరుగులకే కుప్పకూలింది. కెంట్ స్పిట్‌ఫైర్స్ బ్యాట్స్మెన్స్ లో జాడిన్ డెన్లీ (22), ఎకాన్ష్ సింగ్ (10), మాట్ పార్కిన్సన్ (17 ) పరుగులు మినహాయించి ఎవరు కూడా రెండు అంఖ్యల స్కోర్ ను చేరుకోలేకపోయారు. అనంతరం నార్త్‌యాంప్టన్‌షైర్ 14 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 86 పరుగులు చేసి 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టోర్నమెంట్‌లో చివరి మ్యాచ్ ని ఆడుతున్న నార్తాంప్టన్ షైర్ ఈ సీజన్ లో మొదటి విజయం సాధించింది. ఇంతకు ముందు ఆ జట్టు 6 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఇకపోతే అంతర్జాతీయ క్రికెట్‌లో చాహల్ గణాంకాలను పరిశీలిస్తే, అతను తన కెరీర్‌లో ఇప్పటివరకు 72 వన్డేలు, 80 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. చాహల్ ఇంకా టెస్టుల్లో అరంగేట్రం చేయలేదు. వన్డేల్లో 69 ఇన్నింగ్స్‌ల్లో 121 వికెట్లు పడగొట్టాడు. సగటు 27.13, ఎకానమీ 5.26. అలాగే అంతర్జాతీయ టీ20లో 79 ఇన్నింగ్స్‌లలో 96 వికెట్లు పడగొట్టాడు.

# నీరజ్ చోప్రాతో ప్రేమ నిజం కాదు

పారిస్ ఒలింపిక్స్ 2024లో రెండు పతకాలు సాధించి రికార్డు సృష్టించిన భారత షూటర్ మను బాకర్ పేరు సోషల్ మీడియాలో మార్మోగిపోతోంది. మను ఏం చేసినా అది ట్రెండింగ్‌లోకి వచ్చేస్తోంది. ఈ క్రమంలోనే భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాతో మను మాట్లాడిన వీడియో ఇటీవల వైరల్ అయింది. అంతేకాదు మను తల్లి నీరజ్‌తో మాట్లాడడం, తలపై చోప్రా చేతిని ఉంచి ఒట్టు తీసుకున్నట్లుగా కనిపించడంతో నెట్టింట ఊహాగానాలు మరో స్థాయికి వెళ్లాయి. మనుతో నీరజ్ ప్రేమలో ఉన్నాడని, త్వరలోనే ఇద్దర పెళ్లి జరిగే అవకాశాలు ఉన్నాయని వార్తలు చక్కర్లు కొట్టాయి. నీరజ్ చోప్రాతో ప్రేమ, పెళ్లి వార్తలను మను బాకర్ కుటుంబసభ్యులు ఖండించారు. తాజాగా మను కూడా స్పందించారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. 'నెట్టింట వచ్చిన వార్తలను నేను కూడా విన్నాను. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. నీరజ్ చోప్రాతో నేను మాట్లాడాను. అప్పుడు ఎవరో వీడియో తీశారు. మా మధ్య పెద్దగా ఇంటరాక్షన్ లేదు. ఈవెంట్ల సందర్భంగా కలిసినప్పుడే మాట్లాడుకుంటాం.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024


# ఉత్కంఠగా ప్రోకబడ్డీ లీగ్ వేలం.. ఖరీదైన ప్లేయర్ అతడే..!

కబడ్డీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూసిన ప్రోకబడ్డీ 10వ సీజన్ వేలం మొదలైంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేలంలో స్టార్ ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు కోట్లు కుమ్మరిస్తున్నాయి. ముంబైలో గురువారం వేలం మొదలైందో లేదో డిఫెండర్ల కోసం ఫ్రాంచైజీలు పోటీ పడ్డాయి. ఇప్పటివరకూ సచిన్ తోమర్ అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. దాంతో, ఇరాన్ డిఫెండర్ మహ్మద్ రెజా షాద్‌లోహ్ రెండోస్థానానికి పడిపోయాడు.సచిన్ తోమర్‌ను తమిల్ తలైవాస్ ఏకంగా రూ.2.15 కోట్లకు కొన్నది. ఇక ఇరానీ డిఫెండర్ మహమ్మద్ రెజా షాద్‌లోహిని రూ.2.07 కోట్లకు హర్యానా స్టీలర్స్ సొంతం చేసుకుంది. ఆల్‌రౌండర్ పవన్ షెహ్రావత్‌ను తెలుగు టైటాన్స్ కొన్నది. బెంగళూరు బుల్స్ గట్టి పోటీ ఇచ్చినా చివరకు టైటాన్స్ అతడిని రూ.1.72 కోట్లకు దక్కించుకుంది.

# డబుల్ ఇస్మార్ట్ ..ప్రేక్షకులకు నిరాశే




ఇస్మార్ట్ శంకర్'తో రామ్‌లోని సరికొత్త కోణాన్ని దర్శకుడు పూరి జగన్నాథ్ ఆవిష్కరించారు. ఆ కలయికలో కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' రూపొందింది. సంజయ్‌దత్ ఇందులో కీలక పాత్ర పోషించడం సినిమాకి మరింత ఆకర్షణగా నిలిచింది. బిగ్ బుల్ (సంజయ్‌దత్) విదేశాల్లో విలాసాలతో జీవిస్తూ చీకటి సామ్రాజ్యాన్ని నడుపుతుంటాడు. భారతదేశాన్ని ముక్కలు చేయాలనేది అతని కల. అతని కోసం ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 'రా' వేట కొనసాగుతూ ఉంటుంది. ఇంతలో బిగ్‌బుల్ మెదడులో కణితి ఉందని, దాని ప్రభావంతో కొన్ని నెలలు మాత్రమే బతికే అవకాశం ఉందని వైద్యులు చెబుతారు. మరో వందేళ్ల ప్రణాళికలతో బతుకుతున్న బిగ్ బుల్ తాను చనిపోకూడదని, ఎలాగైనా బతకాలనుకుంటాడు. అందుకు మార్గాల్ని అన్వేషించినప్పుడు మెదడులో చిప్ పెట్టుకుని హైదరాబాద్‌లో జీవిస్తున్న ఒకే ఒక్కడు ఇస్మార్ట్ శంకర్ (రామ్) పేరు తెరపైకొస్తుంది. బిగ్ బుల్ మెమొరీస్ అన్నీ కాపీ చేసి, ఇస్మార్ట్ శంకర్ మెదడులోని చిప్‌లో పేస్ట్ చేస్తారు. దాంతో శరీరం ఇస్మార్ట్ శంకర్‌ది అయినా, ఆలోచనలన్నీ బిగ్ బుల్‌వే కాబట్టి అతనికి మరణం ఉండదనేది వాళ్ల ప్లాన్. మరి ఇస్మార్ట్ శంకర్‌లోకి బిగ్ బుల్ ఆలోచనలు వచ్చాక ఏం జరిగింది?ఇస్మార్ట్ ఎలాంటి లక్ష్యంతో ఉంటాడు?అతని సొంత జ్ఞాపకాలు, అతని ప్రేమ, లక్ష్యాలు ఏమయ్యాయి అన్నది చిత్ర కథ. ఇస్మార్ట్ శంకర్' కొనసాగింపునకు తగ్గ సరకున్న కథనే రాసుకున్నాడు పూరి జగన్నాథ్. ఒక లక్ష్యంతో ఉన్న కథానాయకుడి మెదడులోకి మరో వ్యక్తి వస్తే ఎలా అనే కాన్‌ఫ్లిక్ట్ తొలి సినిమాకి దీటుగానే అనిపిస్తుంది. మరోవైపు ఇస్మార్ట్ పాత్రకు బ్రాండ్‌గా మారిపోయిన రామ్ ఉండనే ఉన్నాడు. ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలని ఎక్కువ జాగ్రత్తపడ్డారో లేక, తన పాత సినిమాల్ని గుర్తు చేయాలనుకున్నాడో తెలియదు. అర్థవంతంగా లేని అలీ ట్రాక్‌తోనూ.. తన శైలి వేగం, పదును లేని కథనంతో చాలా చోట్ల సన్నివేశాల్ని పూరి జగన్నాథ్ సాగదీశాడు. పోశమ్మ కథని పరిచయం చేస్తూ సినిమా మొదలవుతుంది. ఆ ఎపిసోడ్‌తోనే హీరో ప్రతీకారం తీర్చుకోవడం కోసం ఎదురు చూస్తున్నాడని, ఇదొక ప్రతీకార కథ అని అర్థమైపోతుంది. తొలి సన్నివేశంలోనే దాదాపుగా కథ రివీల్ అయిపోయి, చాలాసేపు అక్కడే ఆగిపోతుంది. తెరపై పాత్రలు పరిచయం అవుతుంటాయి, సన్నివేశాలు సాగిపోతుంటాయి తప్ప ప్రేక్షకుడికి మాత్రం ఎలాంటి అనుభూతి కలగదు. రామ్ పోతినేని తన బ్రాండ్ ఇస్మార్ట్ నటనతోనూ, హీరోయిన్‌తో కలిసి చేసే అల్లరే కాస్త ఉపశమనం. మరోవైపు బోకా పాత్రలో అలీ పరిచయం, విచిత్రమైన వేషధారణ కొద్దివరకు హాస్యం పంచినా, ఆ ట్రాక్ సాగుతున్న కొద్దీ ప్రేక్షకులకు చికాకు తెప్పిస్తుంది. ద్వితీయార్థంలోనైనా మలుపులేమైనా ఉంటాయేమోనని ఎదురు చూస్తే అక్కడా నిరాశే. హీరో ఎందుకు ప్రతీకారంతో రగిలిపోతుంటాడో, బిగ్ బుల్ ఇండియా రాక వెనక ఎవరున్నారో రివీల్ అయ్యే అంశాలు తప్ప మరేదీ ఆకట్టుకోదు. ద్వంద్వార్థాలతో కూడిన చాలా సంభాషణలు, కొన్ని పాత్రల హావభావాలు చాలా చోట్ల ఇబ్బంది పెడతాయి. మదర్ సెంటిమెంట్ పర్వాలేదనిపిస్తుంది. మెమొరీ కాపీ, పేస్ట్ అంటూ కథ రాసుకున్న పూరి జగన్నాథ్ తన సినిమాల్లోని హీరోల్ని, కొన్నిచోట్ల అపరిచితుడు పాత్రని పేస్ట్ చేసి సినిమా తీశాడేమో అనిపిస్తుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో రామ్‌ని చూసినప్పుడు అతని కోసమే పుట్టిన పాత్ర అనిపించింది. మరోసారి ఆ పాత్రపై తన ప్రభావం చూపించాడు రామ్. హుషారైన మేనరిజమ్స్, డ్యాన్స్, డైలాగ్ డెలివరీతో మరోసారి అదరగొట్టాడు. ఈసారి కొన్నిచోట్ల సెంటిమెంట్ కూడా పండించి తన పాత్రకి పూర్తి న్యాయం చేశాడు. కావ్య థాపర్ అందంగా కనిపించింది. పూరి సినిమా హీరోయిన్ అనిపించుకుంది. డ్యాన్స్, యాక్షన్ సన్నివేశాల్లోనూ ప్రభావం చూపించింది. సంజయ్‌దత్ పాత్ర గురించి చెప్పుకోవల్సినంత ఏమీ లేదు. నటన పరంగా ఆయన తక్కువ చేసిందేమీ లేదు కానీ, ఆ పాత్రలోనే బలం లేదు. పూరి సినిమాల్లో అలీ చేసే ట్రాక్‌లు చాలాసార్లు ఫలితాన్నిచ్చాయి. కానీ ఈ సినిమాలో ఆ ట్రాక్ సాగదీతగా అనిపిస్తుంది. మకరంద్ దేశ్‌పాండే, గెటప్ శ్రీను, ఝాన్సీ, ప్రగతి తదితరులు పాత్రల పరిధి మేరకు నటించారు. సాంకేతిక విభాగాల్లో మణిశర్మ సంగీతం, జియాని గియాన్నెలి, శ్యామ్ కె.నాయుడు ఛాయాగ్రహణం మెప్పిస్తాయి. పాటల చిత్రీకరణ, పోరాటాలు కూడా మెప్పించే అంశాలే.

# సైనిక్ పురిలో సందడి చేసిన సినీ హీరో సుధీర్ బాబు ...



**తెలంగాణవీణ/కాప్రా:** సినీ హిరో సుధీర్ బాబు గురువారం కాప్రా సైనిక్ పురిలో సందడి చేశారు. గురువారం కె క్యూ ఫ్యామిలీ సెలూన్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. దేశంలోనే కంప్లీట్ ఫ్యామిలీ లగ్జరీ సెలూన్ గా పేరుగాంచిన కె క్యూ సెలూన్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని సుధీర్ బాబు పేర్కొన్నారు. నిర్వాహకులు ,మా మిత్రులైన మునీర్ ఎస్.కె , ప్రియా ఎస్. కె సుధీర్ బాబు అభినందించారు. భవిష్యత్తులో నగరంలో మరిన్ని శాఖలు ఏర్పాటు చేసి ప్రజాభిమానాన్ని పోందాలని అకాంక్షించారు. మారుతున్న కాలనీకి అనుగునంగా అందానికి చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారని తెలిపారు. అధునిక పరిజ్ఞానంతో స్కిన్, హెయిర్, మేకప్, నెయిల్స్ అలంకరించి అందం గా తీర్చిదిద్దడంలో కె క్యూ సెలూన్ కు ప్రత్యేక స్థానముందన్నారు. సెలూన్ తో పాటుగా బ్రైడల్ స్టూడియో ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు.నిర్వాహకులు మునీర్ ఎస్.కె, ప్రియా ఎస్.కె మాట్లాడుతూ స్కిన్ హెయిర్ మేకప్ నెయిల్స్ అలంకరణతో పాటుగా నగరంలో ఎక్కడ అందుబాటులో లేని కొరియన్ ట్రీట్మెంట్, హైడ్రా ఫెషియల్స్ చేయడం తమ ప్రత్యేకతన్నారు. అలాగే అందరికీ అందుబాటులో ఉండే బడ్జెట్లో పెళ్లికూతుళ్లను అందంగా అలంకరించడంలో కూడా కె క్యూ సెలూన్ ది ప్రత్యేక స్థానం అన్నారు. వ్యాపార దృక్పథం కాదని, అందంగా తీర్చిదిద్దడంలో అందుబా టులో ఉన్న అధునాతనమైన పద్ధతులను అందరికీ అందించాలన్నది కె క్యూ ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు








# హరీషం శంకర్..మార్క్ కనిపించని చిత్రం

**- సాదాసీదాగా సాగిన మిస్టర్ బచ్చన్ మూవీ**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈసారి బాక్సాఫీస్ పోటీలో నిలిచిన చిత్రాల్లో 'మిస్టర్ బచ్చన్' ఒకటి. టీజర్, ట్రైలర్లలో రవితేజ మార్క్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా కనిపించడం.. పాటల్లో భాగ్యశ్రీ అందచందాలు ఆకట్టుకోవడంతో ప్రేక్షకుల్లో దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దమ్ము, ధైర్యం, నిజాయితీ కలిగిన ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ బచ్చన్ నమ్మిన విలువల కోసం అవసరమైతే దేశ ప్రధాని మాటకైనా ఎదురు చెప్పేందుకు వెనకాడడు. అతను ఓసారి అవినీతి పరుడైన ఓ పొగాకు వ్యాపారిపై రైడ్ చేసి పెద్ద మొత్తంలో నల్లధనాన్ని పట్టుకుంటాడు. కానీ, పై అధికారులు బచ్చన్‌ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారు. దీంతో అతను సొంతూరు కోటిపల్లికి వెళ్లి ఆర్కెస్ట్రా ట్రూప్ పెట్టుకుంటాడు. అక్కడే జిక్కీ (భాగ్యశ్రీ)ని చూసి తొలి చూపులోనే మనసు పారేసుకుంటాడు. వీళ్ల ప్రేమను పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలెక్కిద్దామనుకుంటున్న తరుణంలో.. బచ్చన్‌కు మళ్లీ ఉద్యోగంలో చేరమని ఆదాయపన్ను శాఖ నుంచి ఫోన్ వస్తుంది. దీంతో ఓవైపు పెళ్లి సెట్టయినా తన డ్యూటీలో భాగంగా ఎంపీ ముత్యం జగ్గయ్య (జగపతిబాబు) ఇంట్లో రైడ్ చేయాల్సి వస్తుంది. దేశ చరిత్రలోనే ఆదాయ పన్ను శాఖ చేసిన ఓ అతి పెద్ద రైడ్‌ను ఆధారం చేసుకొని హిందీ రైడ్‌ను రూపొందించిన సంగతి తెలిసిందే. హరీష్ ఆ కథనే తనదైన శైలి మార్పులు – చేర్పులతో.. రవితేజ మార్క్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ జోడించి సరికొత్తగా తెరపై చూపించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా మాతృకతో పోల్చితే ఈ చిత్ర విషయంలో హరీష్ చేసిన పెద్ద మార్పు.. అక్కడ లేని లవ్‌ట్రాక్‌ను ఇక్కడ జోడించడమే. అదే ఈ సినిమాకి ప్రధాన బలం. ప్రథమార్ధాన్ని నిలబెట్టడంలో.. ప్రేక్షకులకు కావాల్సినంత కాలక్షేపాన్నివ్వడంలో ఈ ట్రాకే ముఖ్య భూమిక పోషించింది. మిస్టర్ బచ్చన్ పేరు వెనకున్న కథ.. ఆ క్యారెక్టర్‌ను ఎస్టాబ్లిష్ చేసిన విధానం అలరిస్తాయి.ఆరంభంలో జగ్గయ్య పాత్రను కరుడుగట్టిన విలన్‌లా చూపించినప్పటికీ.. తన నుంచి బచ్చన్‌కు ఎలాంటి సవాళ్లు ఎదురవవు. దీంతో కథలో సంఘర్షణ తగ్గింది. మధ్యలో సిద్ధు జొన్నలగడ్డ యాక్షన్ సీక్వెన్స్ కథకు కాస్త ఊపు తీసుకొచ్చినా, ఒక సాధారణ క్లైమాక్స్‌తో సినిమా ముగుస్తుంది.












Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written